


**ఇవీ పరీక్షా కేంద్రాలు :** శ్రీకాకుళం , పలాస , బొబ్బిలి , విశాఖపట్నం , విజయనగరం , రాజమహేంద్రవరం , విజయవాడ , తిరుపతి

**ఈ తేదీల్లో ఈ పరీక్షలు:** 05-05-2018 - బయోటెక్నాలజీ, జంతుశాస్త్రం , ఆర్గానిక్ కెమిస్ట్రీ, ఎనలిటికల్ కెమిస్ట్రీ, భూగర్భశాస్త్రం
06-05-2018 - జియోభౌతిక శాస్త్రం, భౌతికశాస్త్రం, గణితం, ఆంగ్లం
07-05-2018 - ఎంకాం, అర్థశాస్త్రం, గ్రామీణాభివృద్ధి, సోషల్‌వర్క్, ఎం. ఎల్ఐ. ఎస్. సి, ఎంఈడీ, ఎంజేఎంసీ, తెలుగు

- **వచ్చేసింది బీఆర్ఏయూఎస్‌కేఎల్ఎం సెట్ -2018**
- **పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు అవకాశం**
- **మొదటిసారి సెట్ నిర్వహణ**
- **ప్రవేశ పరీక్ష ప్రకటన విడుదల చేసిన పాలకులు**

# 'అంబేడ్కర్'లో..
# ఉన్నతంగా ఎదిగేద్దాం

అంబేడ్కర్ విశ్వవిద్యాలయం (ఎచ్చెర్ల), న్యూస్‌టుడే

**జి**ల్లాలో ఏకైక విశ్వవిద్యాలయం డా. బి. ఆర్. అంబేడ్కర్ విశ్వవిద్యాలయం తొలి సారి పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు ఉమ్మడి ప్రవేశ పరీక్ష నిర్వహించేందుకు ప్రకటన జారీచేసింది. విశ్వవిద్యాలయం ఏర్పడి గత ఏడాదికే పదేళ్లు పూర్తవ్వడంతో తప్పనిసరిగా ఈ విద్యాసంవత్సరంలో ప్రవేశ పరీక్ష నిర్వహించాలి. దీనిలో భాగంగా మూడు నెలల కిందట వీసీగా బాధ్యతలు స్వీకరించిన ఆచార్య డా. కూన రామ్‌జీ ఆ దిశగా చర్యలు తీసుకున్నారు. ఈ పరీక్ష ద్వారా 17 కోర్సుల్లో ప్రవేశాలు కల్పించనున్నారు. ఇప్పటి వరకూ మాత్రం విశ్వవిద్యాలయం ఏయూ నిర్వహించే ఆసెట్ ద్వారా ప్రవేశాలు నిర్వహించేవారు. దీనివల్ల జిల్లా విద్యార్థులు ఇబ్బందులకు గురయ్యేవారు.

## పరీక్ష నిర్వహణ వివరాలు :

- మార్చి 7 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు
- ఏప్రిల్ 6 వరకూ దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉంది
- ఏప్రిల్ 13 వరకూ రూ. 500 ఆలస్య రుసుంతో దరఖాస్తు చేసుకోవచ్చు
- ఏప్రిల్ 20 వరకూ రూ. 1000 ఆలస్య రుసుంతో దరఖాస్తు చేసుకోవచ్చు
- ఏప్రిల్ 30 నుంచి ప్రవేశ పరీక్ష హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు
- మే 5- 7 వరకు ప్రవేశ పరీక్షలు మూడు రోజులపాటు ఉంటాయి
- మే 21న ఫలితాలు వెల్లడిస్తారు
- జూన్ మొదటి వారంలో కౌన్సెలింగ్ ద్వారా విశ్వవిద్యాలయంతో పాటు , అనుబంధ కళాశాలల్లో సీట్ల భర్తీకి చర్యలు

**ఆన్‌లైన్‌లో ఇలా:** www.brau.edu.in, www.braudoa.in వెబ్‌సైట్‌ల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు.

## రుసుం ఇలా

ఓసీ, బీసీ అభ్యర్థులు రూ. 500 , ఎస్సీ, ఎస్టీ, పీహెచ్‌సీ అభ్యర్థులు రూ. 300 ప్రవేశ పరీక్ష రుసుం చెల్లించాలి.

## ఇదీ అర్హత

డిగ్రీ సైన్స్ కోర్సులో లాంగ్వేజ్, ఫౌండేషన్ సబ్జెక్టులు కాకుండా మిగిలిన ప్రధాన సబ్జెక్టుల్లో 50శాతం మార్కులతో ఉత్తీర్ణులు కావాలి. ఎస్సీ, ఎస్టీలకు చెందిన వారైతే 45శాతం మార్కులతో ఉత్తీర్ణత పొందాలి.

## ఇవీ సౌకర్యాలు

వర్సిటీలో పీజీ కోర్సుల్లో చేరే విద్యార్థుల కోసం మహిళలు, పురుషులకు వేరువేరుగా వసతిగృహాల తోపాటు వ్యాయామశాలలు ఉన్నాయి. అంతేకాకుండా ఏపీఎస్ఎస్‌డీసీ ఏర్పాటు చేసిన మూడు నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు ఉండటంతో వివిధ రకాల అదనపు ఉద్యోగ నైపుణ్య శిక్షణ తీసుకునేందుకు అవకాశం ఉంటుంది. ముఖ్యంగా రూ. 18 కోట్లతో నిర్మించిన విద్యా ప్రాంగణంలో పూర్తి సౌకర్యాలు, విశాలమైన ప్రయోగశాలలు అందుబాటులో ఉన్నాయి.

## ఏర్పాట్లు పూర్తయ్యాయి



బీఆర్ఏయూ సెట్‌కు హాజరవుతున్న అభ్యర్థులు ఆన్‌లైన్ లోనే దరఖాస్తు చేసుకోవాలి. పరీక్ష సమయం, సిలబస్, నియమ నిబంధనలతోపాటు పూర్తి సమాచార పత్రాన్ని ఉంచటం జరిగింది. ఈ బ్రోచర్ వర్సిటీ వెబ్‌సైట్‌లో అందరికీ అందుబాటులో ఉంచాం. కాన్ఫిడెన్షియల్ పనులు తప్పా మిగిలిన పనులన్నీ దాదాపుగా పూర్తయ్యాయి. విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా పక్కాగా ప్రవేశ పరీక్ష నిర్వహించి ఫలితాలు వెల్లడించేందుకు చర్యలు చేపడుతున్నాం. ప్రవేశ పరీక్ష నిర్వహణ వల్ల వర్సిటీ సమర్థత మరింత పెరిగి ప్రవేశాల శాతం పెరుగుతుంది.

**- బిడ్డికి అడ్డయ్య, బీఆర్ఏయూ సెట్ కన్వీనర్, అంబేడ్కర్‌విశ్వవిద్యాలయం.**